క్లుప్తంగా

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఉరవకొండ: మండలంలోని చిన్నముష్టూరు ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేడుకలు చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఈశ్వరప్ప హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను మెరుగుపరచి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నిలిపారన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, రాజశేఖర్, బాలకృష్ణ, సదాశివ, ఆదిమూర్తి, వెంకటేసులు, సుశీల, జుబేదా, శ్వేతా పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

కళ్యాణదుర్గం: వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై ప్రభుత్వం పునరాలోచించాలని హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బి.మోహన్ నాయక్ కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఇన్‌చార్జ్ తహసీల్దార్ నాగరాజును కలిసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులు ఇప్పటికీ అడవుల్లో నివసిస్తున్నారన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక వెనుకబడి ఉన్నారన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చితే గిరిజనులు తీవ్రంగా నష్టపోతారన్నారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలన్నారు.

ఎంపీటీసీ ఆకస్మిక మృతి



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ, పార్టీ నాయకులు

ఉరవకొండ: పట్టణానికి చెందిన 6వ ఎంపీటీసీ సభ్యురాలు పెద్దక్క(75) శనివారం ఆకస్మికంగా మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీటీసీ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ పెద్దక్క మృతి పార్టీకి తీరని లోటన్నారు. పరామర్శించిన వారిలో ఎంపీపీ చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, బీసీ విభాగం, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు వీరన్న, బసవరాజు, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, పార్టీ పట్టణ కన్వీనర్ బ్యాంకు ఓబుళేసు, ఎంపీటీసీలు, కార్పొరేషన్ డైరెక్టర్లు గోవిందు, జోగి వెంకటేష్, పామిడి సలీం పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

శెట్టూరు: మండల కేంద్రంలోని ఫాదర్ విగ్రహ సమీపంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కో–కన్వీనర్ సాకే గురుమూర్తి, నాయకులు తిప్పేస్వామి, రామాంజనేయులు, రామన్న, శివ, అనిల్‌కుమార్, బాబు, మారుతి తదితరులు పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసు నమోదు

రాయదుర్గం రూరల్: పట్టణంలోని కుమ్మరి వీధికి చెందిన యువతి ఎం.ఉష కనబడుట లేదని తల్లి ఎం.రాధమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు జమేదార్ నూర్‌మహమ్మద్ తెలిపారు. మంగలి వెంకటేశులు, రాధమ్మ కూతురు ఉష పట్టణంలోని ఓ క్లాత్ స్టోర్‌లో సేల్స్ గర్ల్‌గా పని చేసేది. శుక్రవారం దుకాణానికి వచ్చిన ఆమె మధ్యాహ్నం భోజన సమయంలో ఇంటికి వెళ్లానని చెప్పి కనిపించకుండాపోయింది. బంధువులు, స్నేహితుల ఇళ్లలో విచారించినా ఆచూకీ దొరకలేదు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు జమేదార్ తెలిపారు.

ఇఫ్తార్ విందుతో పుణ్యఫలం



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

రాయదుర్గంటౌన్: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఓబుళాచారి రోడ్డు వద్ద ఉన్న మక్కా మసీదులో శనివారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఉపవాస దీక్ష విరమించి మగ్‌రిబ్ నమాజ్ అనంతరం ముస్లింలు ఇఫ్తార్ విందు స్వీకరించారు. ముఫ్తి ముద్దసిర్ మాట్లాడుతూ ఇఫ్తార్ ఇవ్వడం ఎంతో పుణ్యఫలమన్నారు. విందు ఇచ్చిన వారిలో కాలనీ యువకులు సుహెల్, సమీర్, అష్ఫాక్, నౌమన్, ముజ్జు, నాసిర్, అబ్దుల్ రౌఫ్ తదితరులున్నారు.

పేదల గుండె చప్పుడు సీఎం జగన్



కుందుర్పి: జగనన్నే మా భవిష్యత్ కరపత్రం అందజేస్తున్న మంత్రి ఉషశ్రీ చరణ్



శెట్టూరు: యాటకల్లులో సీఎం జగన్ చిత్రానికి మొక్కుతున్న వృద్ధురాలు గొల్ల తిమ్మక్క



కంబదూరు: జెక్కిరెడ్డిపల్లిలో కరపత్రాలను అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

- 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమంలో మంత్రి ఉషశ్రీచరణ్

కుందుర్పి: పేదల గుండె చప్పుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీ చరణ్ అన్నారు.శనివారం ఉదయం కుందుర్పిలో స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో కలసి జగనన్నే మాభవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. మంత్రి ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేవలం టీడీపీ నాయకులు, కార్యకర్తలకు మాత్రమే సంక్షేమ పథకాలు అందేవని, ప్రస్తుతం జగనన్న పాలనలో నేరుగా సంక్షేమ పథకాలు పేదల ఇళ్ల వద్దకే చేరుతున్నాయన్నారు. అప్పటి ప్రభుత్వం తీరు, ప్రస్తుత ప్రభుత్వం పాలన వ్యత్యాసాన్ని నేరుగా మంత్రి ప్రజలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం జగనన్న పాలనపై ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తూ మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లను లబ్ధిదారుల ఇళ్లకు అతికించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు సంజీవరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పాలాక్షి, వైస్ ఎంపీపీలు బీజప్ప, శ్రీలక్ష్మి, మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, మండల సచివాలయ కన్వీనర్ రాము, సింగిల్ విండో అధ్యక్షుడు వన్నూర్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు రాజగోపాల్, సర్పంచులు విజయ్, అతావుల్లా, రామూర్తి, జగన్, ఎంపీటీసీ సభ్యుడు హనుమంతరాయుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు తిప్పేస్వామి, బొమ్మలింగ తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగునా ఆప్యాయత

శెట్టూరు: సంక్షేమ పథకాల లబ్ధితో ప్రజలు అడుగడుగునా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ఆప్యాయత ప్రదర్శిస్తున్నారు. శనివారం యాటకల్లు గ్రామంలో గొల్ల తిమ్మక్క తన వీధిలో రోడ్డుపై నడుస్తుండగా ప్రక్కన గోడపై' మా నమ్మకం నువ్వేజగన్' కార్యక్రమానికి సంబంధించిన స్టిక్కర్‌పై జగన్‌మోహన్ రెడ్డి చిత్రాన్ని చూసి రెండు చేతులు జోడించి మొక్కింది. అటుగా వెళ్తున్న యువకుడు ఈ చిత్రాన్ని తన సెల్ ఫోన్‌లో చిత్రించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. గొల్ల తిమ్మక్కకు ప్రభుత్వం నుంచి లబ్ధిపొందుతున్న వివరాలు సేకరించగా భర్తకు వృద్ధాప్య పింఛన్, ఇద్దరు కుమార్తెల్లో ఒకరికి వికలాంగుల పింఛన్, మరో కుమార్తెకు మానసిక వైకల్యానికి సంబంధించిన పెన్షన్, తిమ్మక్కకు జగనన్న చేయూత, రైతు భరోసా పథకాలు అందాయి. ఆమె మాట్లాడుతూ జగన్ మనవుడు మా కుటుంబానికి దేవుడన్నారు.

వైఎస్సార్‌సీపీ ఆదరించండి

కంబదూరు: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆదరిస్తే మరిన్ని పథకాలు వస్తాయని వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాలరాజు, వైస్ ఎంపీపీ బీమేష్, సచివాలయాల మండల కన్వీనర్ సాకే గంగాధర్, ఐపార్సుపల్లి వెంకటేశులు అన్నారు. శనివారం మండలంలోని జెక్కిరెడ్డిపల్లి, చెర్లోపల్లి, అండేపల్లిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండలంలోని గడేహోతూరు గ్రామంలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో సర్పంచు కె .సురేంద్ర, గ్రామ సచివాలయ కన్వీనర్ కె.పార్వతి, నాయకులు తి మ్మా రెడ్డి,పరమేసు, రామలింగ తదితరులు పాల్గొన్నారు. అలాగే వెంకటాంపల్లిపెద్ద తండాలో జేసీఎస్ మండల కన్వీనర రాచన్నగౌడ్, ఎంపీపీ దేవి, నాయకులు గోత్రియానాయక్, సామానాయక తదితరులు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. తట్రకల్లులో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, నాయకులు వీరభద్రగౌడ్, సుధాకర, చాబాలలో సర్పంచు మల్లెల జగదీష్, మాజీ వైస్ ఎంపీపీ నారాయణప్ప, సచివాలయ కన్వీనర్ రామచంద్ర, వలంటీర్లు,గృహ సారథులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతో సుభిక్షం



మహిళలకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

- 'గడప గడప'లో విప్ ఎదుట ప్రజల హర్షం

రాయదుర్గం రూరల్: సంక్షేమ సారథి జగనన్న అధికారంలోకి వచ్చినప్పటి నుండి వరుణుడు కరుణించి , పంటలు బాగా పండి రాష్ట్రం సుభిక్షంగా ఉంది. చంద్రబాబు హయాంలో మొత్తం కరువు కాటకాలతో తల్లడిల్లాం. మళ్లీ జగనన్నే అధికారంలోకి రావాలని గడప గడపలో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డితో ప్రజలు చెబుతుండగా కార్యకర్తల్లో రెట్టింపు ఉత్సాహం నెలకొంది. మండలంలోని ఆవులదట్ల గ్రామంలో ఎంపీపీ విద్యావతి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డితో కలసి విప్ శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందిస్తూ, గ్రామ స్వరాజ్యానికి శ్రీకారం చుట్టిన ఏకైక నాయకుడు వైఎస్ జగన్ అంటూ ప్రజలు చెబుతున్నారన్నారు. అలాంటి నేతను కాదని ఇతరులకు ఓటేస్తే అన్నం తినే కంచంలో మట్టి వేసుకున్నవారమవుతామని చెప్పడం సంతోషదాయకమన్నారు. కేవలం నాలుగేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన ఒకే ఒక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాత్రమే అన్నారు. చంద్రబాబు హయాం అంతా కరువు కాటకాలేనని స్వయంగా రైతులు చెబుతున్నారన్నారు. టీడీపీ నాయకులు ఎన్ని కపట నాటకాలు ఆడినా, కుట్రలకు తెరలేపినా .. 2024 తరువాత టీడీపీ కనుమరుగు కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఉడేగోళం సహకారం సంఘం అధ్యక్షుడు భీమన్న, శివారెడ్డి, బోర్‌వెల్ నాగిరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ ధనుంజయ, ఆవులదట్ల ఉప సర్పంచ్ వెంకటేష్ నాయక్, జనార్దన, నారాయణ నాయక్, ధర్మానాయక్, సచివాలయ కన్వీనర్లు తిప్పేస్వామి నాయక్, హనుమప్ప, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రహ్లాద, రామచంద్ర, డీలర్ క్రిష్ణానాయక్ , ఆంజనేయులు, చిక్కణ్ణ, రేకులకుంట సర్పంచ్ ఎర్రిస్వామి రెడ్డి, ఎంపీటీసీ అరుణ్ కుమార్, ఎంపీడీఓ కొండయ్య, ఏఓ మహేంద్ర, ఆర్ఐ జీవన్ , సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

రాయదుర్గం మండలంలోని ఆవులదట్ల గ్రామంలో రెండో రోజు ఆదివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ విద్యావతి, ఎంపీడీఓ కొండయ్య తెలిపారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి నేతృత్వంలో ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు హాజరు కావాలని వారు కోరారు.

బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దాం



మాట్లాడుతున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం: ప్రసన్న వేంకటరమణుడి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రజలంతా సమష్టి కృషితో తరలిరావాలని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి సూచించారు. శనివారం ఆలయ కమిటీ చైర్మన్ పాలాక్షిరెడ్డి అధ్యక్షతన వివిధ కుల సంఘం నాయకులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి విప్‌తో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ చైర్‌పర్సన్ కాపు భారతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు చుంచుల నాగప్ప హాజరయ్యారు. విప్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో భాగంగా పది రోజుల పాటు చేపట్టే ఊరేగింపు కార్యక్రమాల్లో వినూత్న విధానానికి శ్రీకారం చుట్టాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. అన్నదానం, ప్రసాదాలు, ఊరేగింపు బాధ్యతలను చూసుకునేలా కుల సంఘ ప్రతినిధులకు అవకాశం కల్పించారు.

బ్రహ్మోత్సవాల నిర్వహణ ఇలా..

మే 3న కలశస్థాపన, స్వస్తివాచనం, రక్షాబంధన, 4న ధ్వజారోహణ, 5న సూర్యప్రభ వాహనోత్సవం, 6న శేష వాహనం, 7న హనుమద్ వాహనం, 8న శ్రీవారి కల్యాణం, 9న గజేంద్ర వాహనం, 10న ఉదయం 11 గంటలకు మడుగు తేరు, సాయంత్రం 4 గంటలకు బ్రహ్మరథోత్సవం, 11న అశ్వ వాహనం, 12న వసంతోత్సవం, 13న శయనోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కాగా స్వామి బ్రహ్మోత్సవాలకు దేవదాయశాఖ ఆధ్వర్యంలో ఇప్పటి వరకూ ఖర్చు చేసిన లెక్కల వివరాలు చెప్పాలని కుల సంఘం ప్రతినిధులు కొందరు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈఓ బదిలీపై వెళ్లడంతో రికార్డు చూపించే విషయంలో అధికారులు విఫలం చెందారు. ఇకమీదట పారదర్శకతకే పెద్దపీట వేయాలని పైసా వ్యత్యాసం వచ్చిన సహించేది లేదని విప్ ఘాటుగా హెచ్చరించారు. కార్యక్రమంలో ఈఏ నరసింహారెడ్డి, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, కౌన్సిలర్లు, కుల సంఘాల నాయకులు, అర్చకులు పాల్గొన్నారు.

రాగులపాడులో టీడీపీకి గట్టి షాక్



ప్రణయ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన రాగులపాడు టీడీపీ నాయకులు

వజ్రకరూరు: మండలంలోని రాగులపాడు గ్రామంలో టీడీపీకి గట్టి షాక్ తగిలింది. శనివారం జిల్లా కేంద్రంలోని మాజీఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి నివాసంలో జరిగిన కార్యక్రమంలో రాగులపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు బోయ తిమ్మప్ప, బోయ పాండు, బోయ ఓబన్న, జింకల ఎర్రిస్వామి, బోయ సుధాకర్, బోయ రాజు, బోయ రామాంజనేయులు, బోయ అశోక్, వడ్డె యువరాజు తదితరులు వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ వై.ప్రణయ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరినవారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆకర్షితులయ్యామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, మండల కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామాంజనేయులు, వార్డు సభ్యుడు రాము రెడ్డి, సీనియర్ నాయకులు కురుబ గోపాల్, వడ్డె రాజేంద్ర, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో రైతులకు ప్రయోజనం

కళ్యాణదుర్గం: నేలకు భూసార పరీక్షలు తప్పనిసరి అని వ్యవసాయ అధికారి జగదీష్ బాబు సూచించారు. స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని ఒంటిమిద్ది ఆర్‌బీకే పరిధిలో శనివారం పలువురు రైతులకు సంబంధించి పొలాల్లో మట్టి నమూనా సేకరణ పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా నేల ఆరోగ్య కార్డులపై ఆర్‌బీకే సిబ్బందికి మండల స్థాయి అధికారులు శిక్షణ కల్పించారు. ఎరువులపై అనవసరమైన ఖర్చులు తగ్గించాలన్నారు. సూక్ష్మ పోషకాల లోపాలను తెలుసుకుని ఎరువులను వాడాలన్నారు. భూమి భౌతిక లక్షణాలను తెలుసుకుని ఎప్పటికప్పుడు అధికారుల సూచనలు పాటిస్తూ పంటలకు ఎరువులు వాడాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ శివకుమార్, దిలీప్‌కుమార్, ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మట్టి నమూనాల సేకరణతో రైతులకు అనేక ప్రయోజనాలున్నాయని వ్యవసాయాధికారి అహమ్మద్‌బాషా తెలిపారు. శనివారం మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో 15 రైతు భరోసా కేంద్రాలకు సంబంధించిన సిబ్బందికి భూసార పరీక్షలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక రైతు భరోసా కేంద్రంలో సాయిల్ హెల్త్ కార్డు వల్ల రైతులకు కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. కార్యక్రమంలో రైతు భరోసా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: స్థానిక ఆర్‌బీకేలో మండల ఇన్‌చార్జ్‌లు, ఎంపీఈఓలు, వీఏఏలకు భూసార పరీక్ష మట్టి నమూనాల సేకరణలో పాటించాల్సిన పద్ధతులపై ఏఓ పృథ్వీసాగర్ అవగాహన కల్పించారు. అనంతరం రైతు చంద్రశేఖర్‌రెడ్డి పొలంలో మట్టి నమూనాలు సేకరించి క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఏఈఓ భాగ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఎంపీఈఓలు తదితరులు పాల్గొన్నారు.

రుణాలు రెన్యూవల్ చేసుకోండి

కుందుర్పి: మండల కేంద్రలోని కుందుర్పి కెనరా బ్యాంక్ శాఖ పరిధిలో పంట రుణాలు తీసుకున్న రైతులు రెన్యూవల్ చేసుకోవాలని బ్యాంకు అధికారులు సూచించారు. ఈ నెల 24 నుంచి 27 వరకూ అపిలేపల్లి రైతులు, 28న అప్పాజీ పాలెం, 29న బొమ్మజ్జిపల్లి, మే 3, 4న బండమీదపల్లి, 6 నుంచి 10 వరకూ బెస్తరపల్లి రైతులు రెన్యూవల్ చేసుకోవాలన్నారు. 12 నుంచి 15 వరకూ జంబుగుంపల, 16న జానంపల్లి, 17,18న కదరంపల్లి, 19, 20న కలిగూళిమి , 22,23న కెంచంపల్లి, 24, 25న కొలిమిపాళ్యం, 26న క్రిష్టాపురం, 29 నుంచి జూన్ 6 వరకూ కుందుర్పి, 5 నుంచి 7 వరకూ మహంతపురం, 8న మండలపల్లి, 9 నుంచి 14 వరకూ నిజవల్లి, 15,16న తూమకుంట, 17న తమ్మయ్యదొడ్డి, 19,20 తేదీల్లో వెంకటంపల్లి రైతులు రెన్యూవల్ చేసుకోవాలని వారు తెలిపారు.

అవగాహనతోనే అగ్ని ప్రమాదాల నివారణ



రాయదుర్గంటౌన్: పాతబస్టాండ్‌లో ఫైర్ విన్యాసాలు ప్రదర్శిస్తున్న సిబ్బంది



ఉరవకొండ: గ్యాస్ ప్రమాదాల నివారణపై డెమో చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

రాయదుర్గంటౌన్: అవగాహన ఉండడంతోపాటు జాగ్రత్తలు పాటిస్తే అగ్ని ప్రమాదాలు జరగకుండా చూసుకోవచ్చని అగ్ని మాపక శాఖ అధికారి ఆదిశేషయ్య తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని పాత బస్టాండ్‌లో ప్రజలకు ప్రమాదాల నివారణపై మాక్‌డ్రిల్‌తో అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఏ విధంగా బయటపడాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది యుగంధర్, రంజిత్, కొండప్ప, ఎంటీ నాయుడు, ధనుంజయ, రాధస్వామి, బాపుజీ పాల్గొన్నారు.

ఉరవకొండ: అగ్నిమాపక శాఖ వారోత్సవాల్లో భాగంగా ఉరవకొండ ఆర్టీసీ డిపో ఆవరణలో అగ్నిమాపక శాఖ అధికారి భీమలింగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన విన్యాసాలు అబ్బురపరిచాయి. ఈసందర్భంగా గ్యాస్ ,ఆయిల్, ఎలక్ట్రికల్ ప్రమాదాలు సంభవించినపుడు ఎలా అదుపు చేయాలో డెమో ద్వారా చేసి సిబ్బంది చూపించారు. అనంతరం ఆర్టీసీ డీఎం బాలాజీ దయాళ్ సమక్షంలో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.

లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న జడ్జి



జడ్జి దంపతులను ఆశీర్వదిస్తున్న అర్చకులు

రాయదుర్గం రూరల్: రాయదుర్గం జూనియర్ సివిల్ జడ్జి లావణ్య కుటుంబసమేతంగా మండలంలోని మల్లాపురం సమీపంలో వెలిసిన విప్రమలై లక్ష్మీనరసింహస్వామిని శనివారం దర్శించుకున్నారు. జడ్జి దంపతులకు ఆలయ ప్రధాన అర్చకుడు సుబ్రహ్మణ్యస్వామి, ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు శ్రీరామ్మూర్తిస్వామి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జడ్జి దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రశస్తి, చరిత్ర గురించి రామ్మూర్తి స్వామి వారికి వివరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పట్టణవాసులకు సకాలంలో తాగునీరందించాం

రాయదుర్గం: కణేకల్లు పంప్‌హౌస్ నుంచి రాయదుర్గం పట్టణానికి తాగునీరు సరఫరా చేసే ప్రధాన పైప్‌లైన్ దెబ్బతినకావడంతో ఆరు రోజుల పాటు పట్టణంలో నీటి ఇబ్బందులు తలెత్తిన మాట వాస్తవమేనని కమీషనర్ దివాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. మీడియా ద్వారా పైప్‌లైన్ ఇబ్బందులపై ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేశామన్నారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేక ట్యాంకర్లు ఏర్పాటు చేసి ఇబ్బందులు రానీకుండా నీటి సరఫరా చేపట్టామన్నారు. తహసీల్దార్ రోడ్డులో అఖిలా అనే మహిళా విప్ కాపు రామచంద్రారెడ్డికి ఫోన్ చేయడంతో క్షణాల్లో ట్యాంకర్ ఆ ప్రాంతంలో నిలపేలా చర్యలు చేపట్టామన్నారు. రాత్రి, పగలు మున్సిపల్ యంత్రాంగం మొత్తం ఈ విషయం లో చురుగ్గా పనిచేశామన్నారు. పైప్‌లైన్ మరమ్మతుల సమయాన ఇనుప పైపుల్లో ఏర్పడ్డ కొంత కిలిమి (రంగుమారిన) నీరు మొదటి రోజు కుళాయిల్లో రాగానే కావాలనే కొందరు దుష్ప్రచారం చేపట్టారన్నారు. ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన నీరందించేలా కృషి చేస్తున్నామన్నారు. మరమ్మతుల సమయాన ఎప్పుడో ఓ సారి ఇలా జరగడం సాధారణమేనన్నారు. తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలకు వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు.

'కాపు'పై దుష్ప్రచారం తగదు

కణేకల్లు: 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో టీడీపీ సానుభూతిపరున్ని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి బెదిరించినట్లు వచ్చిన ఆరోపణలు అవాస్తవమని బ్రహ్మసముద్రం సర్పంచు కురుబ వన్నప్ప, పీఏసీఎస్ అధ్యక్షుడు క్రిష్టారెడ్డి, మాజీ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచు కురుబ లోకేష్‌గౌడ్, నాయకులు సురేష్‌రెడ్డి, మల్లికార్జునగౌడ్, మనప్పాచారి అన్నారు. బ్రహ్మసముద్రం గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిని మాత్రమే విప్ వివరించారన్నారు. రాజకీయంగా లబ్ధిపొందేందుకు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పచ్చమీడియాలో టీడీపీ సానుభూతిని పరున్ని బెదిరించినట్లు దుష్ప్రచారం చేయించారని వారు మండిపడ్డారు. కాపు బెదిరించినట్లు ఓ పచ్చ మీడియాలో వచ్చిన వీడియో క్లిప్పింగ్‌లు తమ గ్రామానికి సంబంధించినవి కావన్నారు. వాయిస్ మార్ఫింగ్‌లు, పాత వీడియో క్లిప్పింగ్‌లు జత చేసి దుష్ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మహబూబ్‌బాషా, కిశోర్, ఉత్తేజ్, హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తక్షణ సాయం అందజేత



నగదు అందిస్తున్న దృశ్యం

గుమ్మఘట్ట: మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన చాకలి హనుమంతు (35) శుక్రవారం మృతిచెందడంతో వైఎస్సార్ బీమా పథకంలో తక్షణ సాయం కింద రూ.10 వేల నగదును మృతుడి భార్య పద్మకు శనివారం అందించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి, వైఎస్సార్‌సీపీ నాయకుడు తిమ్మారెడ్డి, వెల్ఫేర్, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నేలకూలిన మర్రి చెట్టు



శెట్టూరు: మండల కేంద్రంలోని చెరువుకట్టమీద ఉన్న వందల ఏళ్లనాటి మర్రి చెట్టు నేలకూలింది. శుక్రవారం రాత్రి వీచినగాలికి చెరువు కట్టమీద ఉన్న అతిపెద్ద వృక్షం రోడ్డుపై పెద్ద శబ్దంతో కూలిపోయింది. రాత్రి సమయంలో రోడ్డుపై వాహనాలు లేకపోవడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. చెరువు నిర్మించినప్పటి నుంచి చెట్టు ఉన్నట్లు గ్రామపెద్దలు తెలిపారు.

వడదెబ్బపై నిర్లక్ష్యం చేస్తే ప్రాణానికే ముప్పు

ఉరవకొండ: వడదెబ్బపై నిర్లక్ష్యం చేస్తే ప్రాణానికే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని కొకుంట్ల ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వైద్యాధికారులు అనికేత్, చందన, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటరమణ తెలిపారు. శనివారం కొకుంట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మైలారంపల్లిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండాకాలంలో పనులను మధ్యాహ్నం 12 గంటల్లోపే ముగించుకోవాలన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సివస్తే టోపీ, టవాలు, గొడుగు తీసుకెళ్లాలన్నారు. చల్లని నీరు, మజ్జిగ, పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంటాయని, వీటిని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ దివ్య, రాధిక, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.